WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 306 గురువారం 12-3-2026 | పేజీలు : 4 | వెల : 5-00



## అమెరికా ఆర్థిక సంస్థలపై దాడుల చేస్తాం

- ప్రజలు ఈ సంస్తలు, బ్యాంకులకు దూరంగా ఉండాలలి
- అమెరికన్ సంస్థల టార్గెట్ లిస్టును ప్రకటించిన ఇరాన్
- అమెరికా యుద్ధంపై ఇరాన్ హెచ్చరిక



## తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ధి

- ■ రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు
- ■ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థ
- ■ ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి
- ■ హైదరాబాద్ నుంచి రోడ్డు కనెక్టివిటీ పెంచాలి
- ■ రోడ్ల విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి

రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు

- ■ నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి

2లో



### సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి

ఖమ్మం,**నవతరం**

కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు..


నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు.

2లో

మిగతా 2లో

## ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే

- కడియం, దానంలకు క్లీన్‌చిట్
- వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు
- తుది తీర్పు వెలువరించిన స్పీకర్ ప్రసాదరావు
- తీర్పును స్వాగతించిన దానం, కడియం
- నేడు సుప్రీంలో కేసు తుది విచారణ



# యుద్ధంపై రాజకీయాలా



- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు విమర్శించడమే
- రాహుల్‌కు తెలిసిన పనికేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు

తిరువనంతపురం,
**నవతరం**

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ

2లో

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా



రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం

సీఎం రేవంత్ తదితరులు హాజరు

## లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం



- మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ
- రెండ్రోజుల పాటు సభలో సుదర్ఘంగా చర్చ
- విపక్షాల తీరుపై మండిపడ్డ అమిత్ షా
- స్పీకర్‌ను అవమానించడం తగదని కాంగ్రెస్‌కు హితవు
- ఓటింగ్ అనంతరం సభ నేటికి వాయిదా

న్యూఢిల్లీ,**నవతరం**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారంనాడు వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు.

2లో



## ఎల్‌బి స్టేడియంలో 15న రంజాన్ ఇఫ్తార్ విందు

దావత్-ఎ-ఇఫ్తార్ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

2లో

## అమరావతిలో భారీ అగ్నిప్రమాదం




- ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం
- సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

## రాష్ట్ర పండుగగా మొల్ల జయంతి

- ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





## తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్

- చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫరూఖీ
- వ్యవసాయ రంగానికి కొత్త డిస్కమ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

## రాష్ట్ర పండుగగా మొల్ల జయంతి

అమరావతి, మొట్టమొదటి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల(మొల్లమాంబ) జయంతిని ఈ నెల 13న రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని బుధవారం ఆమె వెల్లడించారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) తెలుగుజాతి గర్వించదగ్గ రచయిత్రి అని కొనియాడారు. నన్నయ్య ఆదికవి అయితే ఆది కవయిత్రి మొల్ల అని కీర్తించారు. సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని తెలుగు భాషలోకి అనువదించారన్నారు. మొల్ల రచించిన ఆ రామాయణం మొల్ల రామాయణంగా ప్రఖ్యాతిగాంచిందన్నారు. మొల్ల స్వస్థలం కడప జిల్లా గోపవరం గ్రామవాసి అని తెలిపారు.

## అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

అమరావతి,మార్చి11 రాజధాని ప్రాంతంలో అగ్నిప్రమాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుతయ్యాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు.

## ఆ ఇద్దరూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే

హైదరాబాద్,మార్చి11 పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి.

## ఎల్‌బీ స్టేడియంలో 15న రంజాన్ ఇఫ్తార్ విందు

హైదరాబాద్,మార్చి11 రంజాన్ ఇఫ్తార్ ఏర్పాట్లను వేగవంతంగా చేపట్టి నిర్దేశించిన సమయానికి అందించాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అధికారులను ఆదేశించారు
రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈ నెల 15న ఎల్‌బీ స్టేడియంలో దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమం
ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిలతో కలిసి మంత్రి వివిధ శాఖల అధికారులతో ఎల్‌బీ స్టేడియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది తన మొదటి రంజాన్ దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమమని, దీనిని ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సహకారం, సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. కార్యక్రమానికి భద్రతా ఏర్పాట్లు, ఆహార భద్రతా ప్రమాణాలు, సరిపడా ఆహార సరఫరా, తగిన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి, ఇతర ప్రముఖులతో కలసి మంత్రి శాఖల వారిగా చేపట్టబోయే ఏర్పాట్లపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశర చేశారు.

## తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ది

హైదరాబాద్,మార్చి11తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్ వర్క్ ను అభివృద్ధి చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలలో పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం తెలిపారు. దీని వల్ల జిల్లాల ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు.

# లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ గురువారంనాటికి వాయిదా వేశారు. స్పీకర్ సభలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి బుధవారం వరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం. భారత ప్రజాస్వామ్యాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. స్పీకర్ ఉద్దేశాలను ఎవరూ తప్పు పట్టాల్సిన అవసరంలేదని అమిత్ షా అన్నారు. స్పీకర్ విధేయతను అనుమానించడం దురదృష్టకరం. స్పీకర్ స్థానం దిశగా ప్రతిపక్షసభ్యులు పేపర్లు విసిరారు. అందరూ లోక్‌సభ నిబంధనలు పాటించాలి. సభలో ఎలా మాట్లాడాలో థరూర్ నేర్పించాలి.

కాంగ్రెస్ నేతలకు థరూర్ ఎందుకు హిత బోధ చేయరని అన్నారు. కాంగ్రెస్ నిబంధనలు పార్లమెంటును నడపజాలవు. తప్పులు సరిదిద్దుకొనేందుకు ప్రతిపక్షాలకు అవకాశం వచ్చిందని అమిత్ షా అన్నారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒక స్పీకర్ పై ఇలాంటి తీర్మానం రావడం దురదృష్టకరమని, ఇది పార్లమెంటరీ సంప్రదాయాలను కించపరచడమే అని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ స్థానాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అమిత్ షా స్పష్టం చేశారు. 'స్పీకర్ పదవికి రాజకీయాలతో సంబంధం లేదు. సభలో ఆయన అందరివాడు, అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే స్పీకర్ ఎంపిక జరిగింది. అటువంటి వ్యక్తి నిబద్ధతను, నిష్పక్షపాత వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. సభా నిబంధనలను కాంగ్రెస్ పార్టీ పదే పదే ఉల్లంఘిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం సభలో అమలవుతోన్న నిబంధనలు నెహ్రూ కాలంలో రూపొందబడ్డాయి, వాటిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సభా మర్యాదలను కాపాడటంతో ప్రతిపక్షాలు విఫలమవుతున్నాయి, నిబంధనలను పాటించకుండా స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

---------------

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

(మొదటి పేజి (తరువాయి)

ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు.వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్,



షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్,మార్చి11 తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.



## అమెరికా ఆర్థిక సంస్థలపై దాడుల చేస్తాం

టెహ్రాన్,మార్చి11 ఇరాన్- ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమై 12వ రోజుకు చేరుకుంది. ఇదే సమయంలో యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు సిద్దమని ఇరాన్ ప్రకటించింది. ఇకపై అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ సెంట్రల్ ఆపరేషనల్ కమాండ్ ఖాటమ్ అల్ అన్బియా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ సంస్తలు, బ్యాంకులకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఒక కీలక బ్యాంకుపై ఇజ్రాయెల్ అర్ధరాత్రి దాడి చేసింది. ఈ ఘటనలో చాలా మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై తాము కూడా ఇలాగే అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడి చేస్తామని, అక్కడి ప్రజలు ఆ ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఇరాన్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ తమ బ్యాంకులపై దాడి చేయడం ద్వారా తాము కూడా అలాంటి సంస్థలపై దాడులు చేసేందుకు తగిన కారణాన్ని ఇచ్చిందని ఇరాన్ తెలిపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ సహా గల్ఫ్ కంట్రీస్‌లోని అమెరికాకు చెందిన సంస్థలపై దాడులు చేసేందుకు ఇరాన్ సిద్ధమవుతోంది. ఈ దాడులకు సంబంధించి అమెరికన్ సంస్థల టా÷-గ్గ÷ట్ లిస్టును ఇరాన్ ప్రకటించింది.

## తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్

హైదరాబాద్,మార్చి11
తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పనిచేస్తున్న టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థలకు అదనంగా కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ కొత్త సంస్థకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అనే పేరు పెట్టారు. దీనిని సాధారణంగా 'రైతు డిస్కమ్'గా కూడా పిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ఈ సంస్థను కంపెనీస్ యాక్ట్ 2013 ప్రకారం నమోదు చేయనున్నారు.



## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా



ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు.

# కౌన్సిలరా? కరుడుగట్టిన గుండానా?

- అక్రమాలను ప్రశ్నిస్తే అరాచకమా? విలేఖరిపై కౌన్సిలర్ 'బండ' బూతుల పర్వం
- అక్రమ గ్రావెల్ దందాను అడ్డగిస్తే అంతు చూస్తారా? ఫోన్ చేసి మరి చంపేస్తానని బెదిరింపులు
- వినాయకపురం గ్రావెల్ మాఫియా గుండెల్లో నవతరం వణుకు
- నిజం రాస్తే నిప్పులు చెరుగుతూ ప్రసాద్ బూతులు తిట్టడం సంస్కారమా?అక్రమ సంపాదనకు అడ్డుపడితే కొట్టి చంపుతారా?
- అశ్వారావుపేటలో పత్రికా స్వేచ్ఛపై పడగ విప్పిన అధికార గర్వం
- వార్త ప్రచురిస్తే నా కొడకల్లారా అంటూ నోరు పారేసుకున్న కౌన్సిలర్
- అక్రమ రవాణా పై విచారణ జరపాల్సింది పోయి విలేకరిపై బెదిరింపులా?
- ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది













ఖమ్మం భద్రాద్రి,నవతరం ప్రతినిధి:
అక్రమ సంపాదనకు అడ్డువస్తే చాలు.. ప్రజా ప్రతినిధులు కాస్తా 'గూండాలు'గా మారుతున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన కౌన్సిలర్, అక్రమ రవాణాను ప్రశ్నించినందుకు ఒక పత్రికా విలేఖరిపై నోరు పారేసుకోవడమే కాకుండా, ప్రాణహాని తలపెడతానని బెదిరించడం ఇప్పుడు నియోజకవర్గంలో సంచలనంగా మారింది. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజాధనాన్ని కాపాడాల్సిన కౌన్సిలర్ అక్రమ రవాణాలను ప్రశ్నిస్తే అంతు చూస్తా అనడం ఆయన అహంకారానికి నిదర్శనం.ఇది ఎవడబ్బ సొమ్మని దోచుకుంటారు.ఇది ప్రభుత్వ సొమ్ము అంటే ప్రజా సొమ్ము.ఒక ప్రజా ప్రతినిధి ప్రజలకు జీతగాడు అన్న సంగతి మరిచి ఫోర్త్ ఎస్టేట్ రంగాన్ని సైతం బండ బూతులు తిట్టడం అమానుషం.

### అసలేం జరిగింది?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, వినాయకపురం నుండి భారీ ఎత్తున అక్రమ గ్రావెల్ రవాణా సాగుతోంది. ప్రకృతి సంపదను కొల్లగొడుతూ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ దందాను సాక్ష్యాధారాలతో సహా 'నవతరం' పత్రిక వెలుగులోకి తెచ్చింది. వాస్తవాలను ప్రచురించి, ప్రజాధనాన్ని కాపాడాలన్న పత్రికా ధర్మాన్ని నిర్వర్తించినందుకు అశ్వారావుపేట మున్సిపాలిటీ మొదటి వార్డు కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్ వీరంగం సృష్టించారు.

### ఫోన్ చేసి మరీ కొట్టి చంపేస్తానని బెదిరింపులు!

వార్త ప్రచురితమైన వెంటనే కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్ సదరు విలేఖరికి ఫోన్ చేసి, సభ్యసమాజం తలదించుకునేలా బండ బూతులు తిట్టారు. "నా కొడకల్లారా.. వార్తలు రాస్తారా? మీ అంతు తేలుస్తా.. ఎక్కడైనా కనిపిస్తే కొట్టి చంపుతా" అంటూ బహిరంగంగానే ప్రాణహాని తలపెడతానని హెచ్చరించారు. పదవిని అడ్డం పెట్టుకుని వినాయకపురం గ్రావెల్ సంపాదన కొల్లగొడుతున్న వైనం వెలుగులోకి వస్తే ఆ తప్పును సరిదిద్దుకోకుండా విలేకరిని చంపుతానని బెదిరించడం పెరికిపంద చర్య.ఒక వార్డు కౌన్సిలర్ స్థాయి వ్యక్తి, ఫోన్ చేసి మరీ విలేఖరిని బెదిరించడం ఆయన వెనుక ఉన్న అక్రమ దందాల బలాన్ని, అహంకారాన్ని సూచిస్తోంది. ప్రజాస్వామ్యం ఎటు పోతోంది? ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికా రంగాన్ని నోరు నొక్కేయాలని చూడటం మరింత పిరికిపంద చర్య.


అక్రమాలు నిజం కాకపోతే సంజాయిషీ ఇచ్చుకోవాలి: గ్రావెల్ రవాణా అక్రమం కాదని నిరూపించుకోవాల్సింది పోయి, భౌతిక దాడులకు దిగుతామని బెదిరించడం అంటే.. లోపల ఏదో పెద్ద కుంభకోణమే ఉందని అర్థమవుతోంది.

పోలీసుల మౌనం ఎందుకు?: ఇంత బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అధికార బలంతో సామాన్యులను, విలేఖరులను భయభ్రాంతులకు గురిచేస్తుంటే చట్టం తన పని తాను చేయదా?

బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు . 'నవతరం' పత్రిక ఎప్పుడూ ప్రజా పక్షమే. దేరంగుల ప్రసాద్ వంటి వ్యక్తులు తమ పదవిని అడ్డం పెట్టుకుని చేసే అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, విలేఖరికి రక్షణ కల్పించడంతో పాటు, వినాయకపురంలో సాగుతున్న అక్రమ గ్రావేల్ రవాణాపై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.ప్రజా సంఘాల ఆగ్రహంలివార్త రాసినందుకు విలేకరిని దూషించడం అంటే మొత్తం పత్రికారంగానే అవమానించడమే. దేరంగుల ప్రసాదు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి.

# వ్యభిచార ముఠా గుట్టురట్టు










కూకట్పల్లి, నవతరం: సాయంత్రం వేళల్లో కూకట్‌పల్లి పోలీసులు మరియు ూానుఖ బృందం స్పాపై దాడి -- 6 మంది బాధితులను రక్షించారు. కూకట్‌పల్లిలోని భాగ్యనగర్‌లోని చార్మ్ బ్యూటీ స్పా నుండి, స్పా సేవల ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ దాడిలో, రిసెప్షన్ కౌంటర్ వద్ద ఇద్దరు మహిళలు మరియు ఒక పురుషుడిని పోలీసులు కనుగొన్నారు, వారు నిర్వాహకులని వెల్లడించారు. మహిళా పోలీసు సిబ్బంది సహాయంతో, గదులను తనిఖీ చేశారు మరియు ఆరుగురు మహిళా బాధితులను రక్షించారు. ఒక గదిలో ఒక పురుష కస్టమర్ కూడా ఉన్నట్లు కనుగొనబడింది.

నిందితులను ఈ క్రింది విధంగా గుర్తించారు
పైడుముల దివ్య (31) – ఆర్గనైజర్, జగద్గిరిగుట్ట, భీమడోలు, పశ్చిమ గోదావరి
అల్వాల సంగీత మాధురి (36) – సబ్-ఆర్గనైజర్, ఆర్/ఓ మలక్‌పేట, హైదరాబాద్
జయప్రకాష్ (25) – సబ్-ఆర్గనైజర్, వడ్లపూడి, గుంటూరు ఈ దాడిలో, సంఘటన స్థలం నుండి 04 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, ?9,100 నగదు మరియు 07 కండోమ్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు మరియు తదుపరి దర్యాప్తు జరుగుతోంది. స్పా లేదా వెల్‌నెస్ సేవల ముసుగులో వ్యభిచారం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని కూకట్‌పల్లి పోలీసులు స్పా మరియు మసాజ్ సెంటర్ యజమానులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. అన్ని స్పా మరియు మసాజ్ సెంటర్ యజమానులు సంబంధిత అధికారుల నుండి చెల్లుబాటు అయ్యే లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్‌లు మరియు ఇతర అవసరమైన ధృవపత్రాలను కలిగి ఉండాలని ఆదేశించారు.

ఏదైనా స్పా లేదా మసాజ్ సెంటర్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు లేదా చెల్లుబాటు అయ్యే అనుమతులు మరియు ధృవపత్రాలు లేకుండా పనిచేస్తున్నట్లు తేలితే, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారు మరియు సంబంధిత విభాగాల ద్వారా సంస్థలను మూసివేస్తారు.

స్పాలు, మసాజ్ సెంటర్లు, లాడ్జీలు లేదా ఇతర సంస్థలలో అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలని కూకట్‌పల్లి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బాలానగర్‌లో రోడ్డు ప్రమాదం

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్, నవతరం: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. బాలానగర్ పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలనీకి చెందిన చిట్టిపల్లి అరుణకుమార్, మార్చి 9వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో బాలానగర్ నుండి తన నివాసానికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. బాలానగర్ హెచ్ఏఎల్ (నూూా) గేటు వద్దకు చేరుకోగానే, అక్కడ నిర్లక్ష్యంగా అతివేగంగా కుడి వైపు నుంచి వచ్చిన కారు (టూ24జు1285) ఢీకొనగా, అరుణకుమార్ రోడ్ పై పడటంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అరుణకుమార్ ను, స్థానికులు వెంటనే అతనిని చికిత్స నిమిత్తం మెడిటెక్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ మృత్యువుతో పోరాడుతూ బుధవారం ఉదయం 3:40 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## విజయవాడ ప్రభుత్వ ఐటిఐలో జాబ్‌మేళా

### 9న జరిగే మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విజయవాడ,మార్చి6
ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా- 2026 ను ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు విజయవాడ ప్రభుత్వ ఐటిఐ నందు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా – 2026 లో వివిధ కంపెనీలు హాజరై అర్హులైన ఐటిఐ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అయన తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు గత ఏడాది (2025) తుది సంవత్సరం పరీక్షలు వ్రాసిన విద్యార్థులందరూ అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అయన గుర్తు చేశారు.0వ తరగతి, ఐటిఐ మార్కుల మెమోలు, ఎస్ టి సి సర్టిఫికెట్ లు, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం మొత్తం మూడు సెట్లు జిరాక్స్ కాపీలు ఒరిజినల్ లతో కూడి అభ్యర్థులు తెలిపారు.ూవున ఐటిఐ పాస్ అయి అప్రెంటిస్ పూర్తి కాని అభ్యర్థులు (అన్ని ట్రేడ్ ల వారు) ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళ సర్టిఫికెట్ లతో హాజరై అర్హత మేరకు ఉద్యోగ అవకాశాలు పొందాలని ప్రిన్సిపల్ కనకారావు తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# వెలుగుమట్ల భూదాన్ భూములు - ప్రభుత్వ అధికారులు వ్యవహరించిన తీరుపై వినతి పత్రం

నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి
వెలుగుమట్ల భూదాన్ భూముల ప్రజలకు జరిగిన అన్యాయం మరియు శాంతియుత నిరసనకారుల పట్ల ప్రభుత్వ అధికారులు వ్యవహరించిన తీరుపై బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్ ని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కె,శివశంకర్లుకలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు

ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి కె.శివశంకర్ మాట్లాడుతూఖమ్మం జిల్లా వెలుగుమట్ల భుదాన్ భూములలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాల ఇల్లను ఎలాంటి ప్రత్యామ్నాయ పునరావాసం చూపకుండా, వారి భద్రతను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత అమానవీయమైనది.

నిరుపేదల జీవనోపాధిని దెబ్బతీసే ఈ చర్యలకు నిరసనగా, బాధిత కుటుంబాలకు అండగా తెలంగాణ జాగృతి గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవన్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రభుత్వం అమానుషంగా అక్రమంగా అరెస్ట్ చేసి కవితక్కను హైదరాబాద్ తీసుకురావడంతో నిరవధిక నిరాహార దీక్షకు పూనుకోని గత రెండురోజులు గా చేస్తున్న తరుణం లో ప్రభుత్వం తాత్కాలిక ఉపశమనంలా కేవలం మూడు వందల పదకొండుమందికి 75 గజాల ఇంటిస్థలంతో ఇల్లు నిర్మాణం చేస్తామంటూ టోకన్ ఇచ్చి మిగతా కొద్దిమందికి మాత్రమే సొంత ఊరులో ఇస్తామంటూ,కొంతమందిని అనర్హులుగా చెప్పడం అప్రజాసామ్యం అని అన్నారు భూదాన్ ఉద్యమం ద్వారా నిరుపేదలకు పంపిణీ చేసిన భూముల్లోంచి వారిని గెంటివేయడం, అణగారిన వర్గాల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వమే ఇలా వారి ఇళ్లను నేలమట్టం చేయడం సామాజిక న్యాయానికి గొడ్డలిపెట్టు లాంటిదని వారు అన్నారు

**మా ప్రధాన డిమాండ్లు:**

తక్షణ పునరావాసం: ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులైన నిరుపేద కుటుంబాలకు తక్షణమే న్యాయమైన, మానవీయమైన పునరావాసం కల్పించాలి.

హక్కుల రక్షణ: బాధిత కుటుంబాల జీవనోపాధికి, వారి హక్కులకు తక్షణ భద్రత కల్పించాలి.



శాంతియుత చర్చలు: ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారుల ఏకపక్ష నిర్ణయాలు కాకుండా, బాధితులు మరియు వారి ప్రతినిధులతో తక్షణమే నిర్మాణాత్మక చర్చలు ప్రారంభించాలి.వేధింపులు ఆపాలి: న్యాయం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై ఎలాంటి పోలీసు కేసులు, బెదిరింపులు, లేదా వేధింపులకు పాల్పడకూడదు.వెలుగుమట్ల నిరుపేదల ఆక్రందనలను జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకొని వారికి సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు వారితో పాటు రయకంటి జగన్,అన్నబోయిన శ్రీశైలం,విజయ భార్గవ రెడ్డి, సిహ్ వీరేష్ ప్రకాశ్ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చెయ్యాలి

## బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పాలభిందెల శ్రీనివాస్



హైదరాబాద్, నవతరం: కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చెయాలనీ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ఉమా మహేశ్వర రెడ్డి కీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20,000/- కోట్లు కేటాయిస్తాము అని అన్నారు. అదే విదంగా వివిధ సామాజిక తరగతులకు ఆర్థిక సహాయ సహకారాలు చేతు వృతులకు ఆర్థిక సహాయం వంటి హామీలు ఇవ్వడం జరిగింది. అని అన్నారు. కనుక వారం రోజులలో జరిగే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 55వేల కోట్లు కేటాయించి
, బీసీ డిక్లరేషన్ హామీలను నిజాయితీగా అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఇందిరమ్మ కాలనీ డివిజన్ కార్యదర్శి పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేసిన కేశవ్ యాదవ్







కుత్బుల్లాపూర్, నవతరం: సూరారం డివిజన్లోని షాపూర్ నగర్ లో గవర్నమెంట్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదో తరగతి 9వ తరగతి చదివే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పెన్స్ వితరణ చేయడం జరిగింది. అంతేకాకుండా గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు వేసవి కాలంలో ఇబ్బంది కలగకుండా సీలింగ్ ఫ్యాన్స్ ఇప్పించండి అని అక్కడ ఉన్న టీచర్స్ అడగగా వెంటనే స్పందించి సీలింగ్ ఫ్యాన్స్ ఇప్పించడం జరిగింది. అంతేకాకుండా అక్కడ టీచర్స్ కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. బాయ్స్ బాత్రూమ్స్ బాగాలేవని ఇంకా చిన్న చిన్న సమస్యలు తెలియజేయడం జరిగింది నేను వెంటనే నేను చేయగలిగిన సాయం చేస్తానని చెప్పి బాత్రూమ్స్ రిపేరింగ్ కైనా ఖర్చులు నా సొంత డబ్బుతో చేయిస్తానని చెప్పి వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కు సంబంధించిన నాయకులు ప్రశాంత్ రెడ్డి, సిద్ధార్థ, కిరణ్, స్వాతి, సరోజ, ఏబీవీపీ నాయకులు నగేష్, మృత్యుంజయ, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా కొండ ప్రవీణ్ కుమార్ నియామకం






మంచిర్యాల జిల్లా, ఫిబ్రవరి 11, నవతరం: ఎస్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా కొండ ప్రవీణ్ కుమార్ ను నియమించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని చీరాల లో అంబేద్కర్ భవన్ లో జరిగిన హ్యూమన్ రైట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ కు సంబంధించిన విషయాలపై చర్చ వేదిక నిర్వహించారు అనంతరం కొంతమందికి పదోన్నతులు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా హ్యూమన్ రైట్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా కొండ ప్రవీణ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రటరీగా పవన్ కళ్యాణ్, కోఆర్డినేటర్ గా శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా శ్రీకాంత్, మంచిర్యాల జిల్లా ఉమెన్స్ వింగ్ సెక్రటరీగా మమతను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ జనరల్ సోలమన్ రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ, ప్రజల పక్షాన ప్రజల కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

# బినామీల పేరుతో సహజ వనరుల దోపిడీ

- జీవో 111ను తుంగలో తొక్కి అక్రమ క్రషింగ్
- ప్రభుత్వం, మైనింగ్ అధికారులు కుమ్మక్కు
- ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్



భాగ్యనగర్, నవతరం: హైదరాబాద్ సమీపంలోని హిమాయత్‌సాగర్ పరిధిలో జరుగుతున్న అక్రమ మైనింగ్, క్రషింగ్ కార్యకలాపాల గుట్టు రట్టు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్యాక్ట్ ఫైండింగ్ టీమ్ ఈరోజు ఉదయం కొకాపేట్ సమీపంలోని నియోపోలిస్ ప్రాంతంలో ఉన్న భాగ్యలక్ష్మి మినరల్స్ క్రషింగ్ యూనిట్‌ను సందర్శించి పరిశీలించింది. ఈ క్రషింగ్ యూనిట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనల్లుడు రమేష్ రెడ్డి అనుచరులకు సంబంధించినదిగా ఆరోపణలు ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు అక్కడ జరుగుతున్న పలు అక్రమాలను బయటపెట్టారు. ఈ ఫ్యాక్ట్ ఫైండింగ్ టీమ్‌లో ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ ఇన్‌చార్జ్ పట్లొళ్ల కార్తీక్ రెడ్డి, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిషోర్ గౌడ్, టీఎస్ఎండీసీ మాజీ చైర్మన్ డా. మన్నె క్రిషాంక్, తెలంగాణ వైల్డ్‌లైఫ్ బోర్డు మాజీ సభ్యుడు ఎస్. రాఘవేందర్, ఫైనాన్స్ కమిషన్ మాజీ సభ్యుడు జి. శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకుడు అభిలాష్ రంగినేని సభ్యులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల మానస హిల్స్ ప్రాంతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన బినామీల పేరుతో నడుస్తున్న రాఘవ కన్స్ట్రక్షన్స్ క్రషింగ్ యూనిట్‌ను పరిశీలించి అక్కడ జరుగుతున్న అక్రమాలను బయటపెట్టామని గుర్తు చేశారు. అక్కడ కనిపించిన దృశ్యాలు 'కేజీఎఫ్' సినిమాను తలపించాయని, ఇప్పుడు నియోపోలిస్ ప్రాంతంలో కనిపిస్తున్న దృశ్యాలు దానికంటే ఎక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. భాగ్యలక్ష్మి మినరల్స్ క్రషింగ్ యూనిట్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి తప్ప ఇతర శాఖల నుంచి ఎలాంటి అనుమతులు లేవని ఆరోపించారు. అయినప్పటికీ ఈ యూనిట్‌లో భారీ స్థాయిలో క్రషింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిపారు. నెలకు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయల వరకు ఆదాయం వస్తోందని, ఆ మొత్తం ముఖ్యమంత్రి బంధువుల జేబుల్లోకి వెళ్తోందని విమర్శించారు. జీవో 111 పరిధిలో సాధారణ ప్రజలు చిన్న ఇల్లు కూడా నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వని అధికారులు, అదే ప్రాంతంలో 17 ఎకరాల్లో భారీగా క్రషింగ్ జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అధికార యంత్రాంగం పాలకులతో కుమ్మక్కైందా అని నిలదీశారు. మూడు ఆధునిక క్రషర్లతో గుట్టలను కొల్లగొడుతూ పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), మైనింగ్ శాఖలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పదిహేడు ఎకరాల భూమిని నామినేషన్ పద్ధతిలో ఎలా కేటాయించారని, ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఈ క్రషింగ్ యూనిట్ నుంచి తీసిన కంకరనే చుట్టుపక్కల నిర్మాణాలకు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఫత్వా జారీ చేశారనే సమాచారం ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను ఏటీఎంలా ఉపయోగించుకుంటూ ఢిల్లీకి కప్పం కడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ అక్రమాలపై ప్రభుత్వం స్పందించకపోతే కోర్టులను ఆశ్రయిస్తామని, అవసరమైతే గ్రీన్ ట్రిబ్యునల్‌ను కూడా సంప్రదిస్తామని స్పష్టం చేశారు.

# మీడియా అక్రిడిటేషన్ సభ్యులుగా ఆస్కాని మారుతి సాగర్



హైదరాబాద్, నవతరం: తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులుగా టియుడబ్ల్యూజే పక్షాన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి, జై తెలంగాణ టివి, సిఇఓ ఆస్కాని మారుతి సాగర్ ను నియమిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. జర్నలిస్ట్ సంఘాలు ప్రెస్ క్లబ్ నుండి సభ్యులుగా తీసుకుంటూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు వెలువరించింది. ఈ సందర్భంగా మారుతి సాగర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు అక్రెడిటేషన్ కార్డు వచ్చే విధంగా కమిటీ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. 252 జి ఓ ప్రకారం కార్డుల సంఖ్య తగ్గుతుండటంతో వాటిని పెంచే విషయంలో గాని, కేబుల్ జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయిలో కార్డులు జారీ చేయించే విషయంలో గాని, డెస్క్ జర్నలిస్టులకు ఎడిషన్ ల వారీగా కార్డుల సంఖ్యను పెంచే విషయంలో ఒక సభ్యుడిగా ప్రభుత్వ పెద్దలతో చర్చించి అందరికీ న్యాయం జరిగే వరకు తన వంతు ప్రయత్నం చేస్తానని ప్రకటించారు. ఈ సభ్యుడిగా అవకాశం కల్పించే విషయంలో తనను ప్రతిపాదించిన టి యు డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్డుల పెంపు విషయంలో న్యాయం జరగకపోతే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం తరపున ఉద్యమ కార్యాచరణ ఉంటుందన్నారు.

# ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

- జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్
- ప్రగతి నగర్ నుండి బాచుపల్లి పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ
- నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




కుత్బుల్లాపూర్, (నవతరం): కులం పేరుతో వడ్డెరలను దూషించడం అత్యంత హేయమైన చర్య అని, ఇటువంటి కుల అహంకారపూరిత విమర్శలను ఏమాత్రం సహించేది లేదని జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పీట్ల శ్రీధర్ స్పష్టం చేశారు. ప్రగతి నగర్‌కు చెందిన వడ్డెర కులస్తుడు ఉప్పు జస్వంత్‌ను రాములు నాయక్ అనే వ్యక్తి ఇష్టానుసారంగా బూతులు తిడుతూ, కులం పేరుతో కించపరచడంపై వడ్డెర సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను నిరసిస్తూ మంగళవారం ప్రగతి నగర్ నుండి వందలాది మంది వడ్డెర కులస్తులు, సంఘం నాయకులు భారీ ర్యాలీగా బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. కుల వివక్షకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళిన అనంతరం, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ సతీష్‌కు ఫిర్యాదు అందజేశారు. . సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో బతికే హక్కు ఉందని, ఒకరిని తక్కువ చేసి మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ప్రగతి నగర్ వాసి ఉప్పు జస్వంత్‌ను దూషించిన నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, పీట్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, జాతీయ వడ్డెర సంఘం యువజన అధ్యక్షులు భరత్, జాతీయ కార్యదర్శి పల్లె కృష్ణ, కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం నాయకులు లింగస్వామి, రాష్ట్ర కార్యదర్శి జెరుపటి రాజు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బోదాస్ రవి, జాతీయ నాయకులు తన్నీరు వెంకట్రావు, షణ్ముఖ రాజు, దండుగుల స్వామి, స్థానిక వడ్డెర సంఘం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com